M-ESC-U-TLG

TELUGU

PAPER—I

(LITERATURE)

Time Allowed : Three Hours	Maximum Marks : 250

QUESTION PAPER SPECIFIC INSTRUCTIONS

Please read each of the following instructions carefully before attempting questions

There are EIGHT questions divided in two Sections.
Candidate has to attempt FIVE questions in all.
Question Nos. **1** and **5** are compulsory and out of the remaining, THREE are to be attempted choosing at least ONE question from each Sections.
The number of marks carried by a question/part is indicated against it.
Answers must be written in TELUGU.
Word limit in questions, wherever specified, should be adhered to.
Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.

తెలుగు

పేపరు—I

(సాహిత్యం)

నిర్ణీత సమయం : మూడు గంటలు	గరిష్ఠ మార్కులు : 250

ప్రశ్నాపత్రం నిర్దిష్ట సూచనలు

ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయచేసి కింద పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి.

ఇక్కడ ఎనిమిది ప్రశ్నలను రెండు భాగాలుగా విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద ఐదు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

ఒకటి, ఐదు ప్రశ్నలు తప్పనిసరి. మిగిలిన వాటిలో ఏ మూడింటికైనా ప్రతి భాగం నుండి కనీసం ఒక ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా తెలుగులోనే రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరుస క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి. కొట్టివేయకపోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడా పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న-జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచిపెట్టిన ఏ ఒక్క పుటను గానీ పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

Optional Province · optionalprovince.com

SECTION—A

1. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. మీ సమాధానం *150* పదాలకు మించరాదు. 10×5=50

(a) ద్రావిడ భాషలలో తెలుగు భాష విలక్షణతను నిర్ధారించండి.

(b) ప్రాచీన ఆధునిక తెలుగు భాషలలో కనిపించే విభక్తి పరిణామాన్ని నిరూపించండి.

(c) పదసంపదను పరిపుష్టం చేయడంలో వార్తా పత్రికలు నిర్వహిస్తున్న పాత్రను వివేచించండి.

(d) సంశ్లిష్ట వాక్యాలలో అసమాపక క్రియారూపాల నిర్మాణాన్ని పరిశీలించండి.

(e) శాస్త్ర గ్రంథాల అనువాదంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటికి మీ పరిష్కారాలను సూచించండి.

2. క్రింది ప్రశ్నలకు సుమారు *250* పదాలలో సమాధానాలు రాయండి.

(a) ఆంధ్ర - తెనుగు - తెలుగు పదాల చరిత్రను తెలిపి దీనిపై వచ్చిన చర్చల సారాంశాన్ని ప్రస్తావించండి. 20

(b) సాహిత్య గ్రంథాల అనువాద విధానాలను తెలియజేయండి. 20

(c) క్రింది ప్రశ్నకు సుమారు *150* పదాలలో సమాధానం రాయండి: 10

భాషా శాస్త్ర దృష్టితో తెలుగు భాషలో స్వరసంధిని వివేచించండి.

3. క్రింది ప్రశ్నలకు సుమారు *250* పదాలలో సమాధానాలు రాయండి.

(a) తెలుగు భాషపై సోదర భారతీయ భాషల ప్రభావాన్ని పరిశీలించండి. 20

(b) మాండలిక పదజాలంలో కనిపించే ప్రాంతీయ, సామాజిక వైవిధ్యాలను గుర్తించండి. 20

(c) క్రింది ప్రశ్నకు సుమారు *150* పదాలలో సమాధానం రాయండి: 10

తెలుగు వాక్య నిర్మాణంలో నామ్మీకరణ విధానాలను పరిశీలించండి.

4. క్రింది ప్రశ్నలకు సుమారు *250* పదాలలో సమాధానాలు రాయండి.

(a) తెలుగు భాషను ప్రమాణీకరించడంలో ఎదురవుతున్న సమస్యలను, సవాళ్ళను చర్చించండి. 20

(b) వ్యావహారిక భాషావాదంపై వచ్చిన ఆక్షేపణలను విశ్లేషించండి. 20

(c) క్రింది ప్రశ్నకు సుమారు *150* పదాలలో సమాధానం రాయండి: 10

తెలుగు సర్వనామాల చరిత్రను అనుశీలించండి.

SECTION—B

5. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. మీ సమాధానం *150* పదాలకు మించరాదు. 10×5=50

(a) ప్రాబ్నన్నయ యుగం నాటి సాహిత్య స్వరూపాన్ని తెలియజేయండి.

(b) శైవ సాహిత్య విశిష్టతను పరిశీలించండి.

(c) శ్రీనాథుని నైషధాంధ్రీకరణ విధానాన్ని సమీక్షించండి.

(d) శ్రామిక గేయాల నిర్మాణ రీతులను చర్చించండి.

(e) భాషా వినియోగంలో దిగంబర కవులకూ, దళిత కవులకూ ఉన్న భేద సాదృశ్యాలను అనుశీలించండి.

Optional Province · optionalprovince.com

6. క్రింది ప్రశ్నలకు సుమారు *250* పదాలలో సమాధానాలు రాయండి.

(a) నిర్వచనోత్తర రామాయణం ఆధారంగా తిక్కన కవితా వైశిష్ట్యాన్ని తెలియజేయండి. 20

(b) నవ్య సంప్రదాయ కవిత్వ లక్షణాలను పేర్కొనండి. 20

(c) క్రింది ప్రశ్నకు సుమారు *150* పదాలలో సమాధానం రాయండి: 10

యక్షగానాలలోని సాంఘికాంశాలను ప్రస్తావించండి.

7. క్రింది ప్రశ్నలకు సుమారు *250* పదాలలో సమాధానాలు రాయండి.

(a) మార్గ-దేశి కవితా సంప్రదాయాలను చర్చించండి. 20

(b) రేడియో నాటికల స్వరూప, స్వభావాలను విశదీకరించండి. 20

(c) క్రింది ప్రశ్నకు సుమారు *150* పదాలలో సమాధానం రాయండి: 10

స్త్రీవాద దృక్పథం నుండి జరుగుతున్న పురాణ కథల పునఃసృష్టిని విశ్లేషించండి.

8. క్రింది ప్రశ్నలకు సుమారు *250* పదాలలో సమాధానాలు రాయండి.

(a) నాచన సోమనాథుడు నవీన గుణసనాథుడు – చర్చించండి. 20

(b) అన్నమయ్య సంకీర్తనల్లో వినిపించే విశిష్టాద్వైతాన్ని గుర్తించండి. 20

(c) క్రింది ప్రశ్నకు సుమారు *150* పదాలలో సమాధానం రాయండి: 10

ప్రబంధ కవుల వర్ణనల్లో ప్రతిబింబించే సామాజికతను ఆవిష్కరించండి.

★★★

Optional Province · optionalprovince.com